సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 19, జూన్ 2024 పేజీలు - 8

# పైసల్ ఫుల్... డీఈఓ ఎంక్వయిరీ నిల్

## నోటీస్ ఇచ్చి మూడు రోజులు ఫలితం మాత్రం శూన్యం

### ఎంక్వయిరీ పేరుతో కాలయాపన

### అన్ని తెలిసిన కాసుల కోసం కక్కుర్తి




చింతలపాలెం మేజర్ న్యూస్ః చింతలపాలెం మండల కేంద్రంలో సీత మెమోరియల్ స్కూల్‌పై గత కొన్ని రోజులుగా వివిధ పత్రికల్లో వస్తున్న వార్త కథనాలపై ఎంక్వయితీ అంటూ చింతలపాలెం మండల విద్యాధికారి సైదా నాయక్ రావడం తూతూ మంత్రంగా నోటీసు ఇచ్చి వెళ్లిపోవడం జరిగింది. అనంతరం మంగళవారం నాడు విచారణకి డీఈఓ ఎంపీడీవో వస్తానని చెప్పడం ఎంక్వయిరీ సక్రమంగా చేస్తామని చెప్పటం అన్ని తెలిపోయాయని కాసులకు కక్కుర్తి పడ్డారని చింతలపాలెం గ్రామస్తులు భావిస్తున్నారు. ఒక్క స్కూలు విషయంలో ఇంత జరుగుతుంటే ఇంకా ఫ్యాక్టరీ విషయంలో ఎన్ని కాసులకు అమ్ముడుపోయారో అర్థం కావట్లేదని నోటీసుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని స్పష్టంగా తెలిసిపోతుంది అని స్కూల్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఇన్ని రకాల డిపార్మెంట్ మోసం చేసిన అధికారులు సైతం వారి వైపే ఉంటున్నారని ఇంకా ఎక్కడ న్యాయం జరుగుంతుందని చింతలపాలెం ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి

అర్బన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తా

అర్బన్ బ్యాంకు చైర్మన్ అభ్యర్థి తడక రమేష్

వివరాలు 8లో





# ప్రభుత్వ ప్రాథామ్య పథకాల అమలులో 'టీం నల్గొండ' ముందుండాలి

జిల్లా అధికారులు వారంలో 3 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం, పనిచేయని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా అధికారులు ప్రభుత్వ ప్రాథామ్య పథకాల అమలులో నల్గొండ జిల్లాను మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. జిల్లా అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆయా పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలల సాధనకు కృషి చేయాలన్నారు. వారంలో 3 రోజులో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారులకు జాప్యం లేకుండా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలలో బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ట కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, పరీక్షలను పకడ్బందిగా నిర్వహించేలా చూడాలన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందును యూరియా, ఎరువుల పంపిణీ సక్రమంగా జరగాలని, ఎక్కడ సమస్య రానివ్వ వద్దని, ఎక్కడైన నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే ఉపేక్షించవద్దని, వారిని కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జిల్లా అధికారులను, మండలాల ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, వారి శాఖల పనులతో పాటు ఆయా మండలాలపై సైతం ఎక్కువ దృష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా ధరణీ దర ఖాస్తులపై పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పౌరసరఫరాలు, సంక్షేమం తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# నల్గొండ ప్రజల కోసం టీం వర్క్ చేద్దాం

వచ్చే సోమవారం నుండి జిల్లా మండల స్థాయిలోనూ ప్రజావాణి

ప్రజల సమస్యలు తీర్చేందుకు ముందు ఉందాం

నూతన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అందరు కలిసి ఒక బృందంగా పనిచేద్దామని నూతన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో రెవిన్యూ అధికారులతో సమావేశం అయ్యారు. రెవిన్యూ అంశాలతో పాటు ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడంలో రెవిన్యూ అధికారులు చొరవ చూపించాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వారికి నమ్మకాన్ని, భరోసాను కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేకించి పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులన్నింటిని రానున్న 15 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఇందుకుగాను మండల స్థాయి నుంచి మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారులు సిబ్బంది ఒక బృందంగా పని చేద్దామని చెప్పారు. ప్రజ సమస్యలను పరిష్కరించేందుకు ఇకపై మండల స్థాయిలో అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతి సోమవారం పూర్తిగా ప్రజలకు కేటాయించాలని, ప్రజావాణిలో రెవిన్యూ, సంక్షేమ, అభివృద్ధి, ఇతన అన్ని రకాల సమస్యలను పరిష్కరిచంఏందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే పంచాయతీ కార్యదర్శుల సేవలను తీసుకోవాలన్నారు. రెవిన్యూ అధికారులు ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ముందుగా దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పూర్తి చేయాల్సిం దిగా పునరుద్ఘాటించారు. భూముల సర్వేకి సంబంధించి సర్వేయర్లు జాగ్రత్తగా సర్వే పనులు నిర్వహించాలని, ఎక్కడ తప్పు చేయొద్దని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అన్ని మండలాల తహసిల్దారులు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, ఆయా విభాగాల పర్యవేక్షకులు, రెవిన్యూ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# నల్గొండ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్

**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ కార్యాలయం నల్గొండ జిల్లా నూతన ఎస్పీగా శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బాధ్యతలు స్వీకరరించారు. ఇప్పటి వరకు ఎస్పీగా పనిచేసిన చందనా దీప్తి ఐపీఎస్ సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా బదిలీ కాగా ఆమె స్థానంలో 2016 బ్యాచ్‌కు చెందిన శరత్ చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్‌బిడిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ గిరి బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది ఎస్పీకి స్వాగతం పలికారు.

# శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమానికి 18 లక్షల చెక్కు అందజేత

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు అయినటువంటి నిమ్మగడ్డ రామకృష్ణారావు జ్యోతి దంపతులు అజాశ్రా హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శ్రీ స్వామివారి దర్శనార్థమై శ్రీ దేవస్థానం కు విచ్చేసిన సందర్భంగా దర్శనానంతరం శ్రీ స్వామివారి శాశ్వత నిత్యాన్నదాన ప్రసాదమునకు విరాళముగా 18 లక్షల రూపాయలు చెక్కును మంగళవారము కార్యనిర్వాహణాధికారికి భాస్కర్ రావు కు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు నల్లన్ దీగల్ నరసింహాచార్యులు తదితరులు ఉన్నారు.



# పక్షపాత పోలీసులపై డిజిపి చర్యలు తీసుకోవాలి

## డీజీపీకి వినతి పత్రం అందజేసిన విహెచ్‌పి నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బక్రీద్ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది పోలీసులు పక్షపాత ధోరణి ప్రదర్శించారని.. పనిగట్టుకుని హిందువులపై కేసులు పెట్టారని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. ముఖ్యంగా మెదక్ పట్టణంలో పోలీసుల అలసత్వం కారణంగా అల్లర్లు జరిగాయని, అల్లర్లలో దోషులను వదిలిపెట్టి.. బాధితులను రిమాండ్ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ కోరింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ రవి గుప్తాని కలిసి విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. మెదక్ పట్టణంలో ఆవుల విషయమై స్థానిక ఇన్ స్పెక్టర్ కారణంగా కత్తిపోట్లు.. పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయన్నారు. తర్వాత జరిగిన పరిణామాలలో మెదక్ ఎస్పీ బాలస్వామి, ఐజి రంగనాథ్ కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ హిందువులపైనే కేసులు నమోదు చేసి, రిమాండ్ కు తరలించడం.. దాడికి పాల్పడ్డ దోషులను ఉపేక్షించడం జరిగిందని వారు డీజీపీకి తెలియజేశారు. వెంటనే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నేను సస్పెండ్ అయినా పర్వాలేదు. హిందూ నాయకులను వందమందిని జైల్లో వేసి వెళ్తాను అంటూ మెదక్ టౌన్ ఇన్ స్పెక్టర్ విశ్వహిందూ పరిషత్ నేతలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ లోని మలక్ పేట నియోజకవర్గం చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యవసాయానికి పనికి వచ్చే ఎద్దులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న యువతుల విషయంలో పోలీసులు ఏమాత్రం రెస్పాండ్ కావడం లేదన్నారు. చట్ట వ్యతిరేకంగా తరలిస్తున్న ఎద్దులను అడ్డుకున్న యువతులను చంపేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన దోషులను ఇప్పటివరకు పట్టుకోకపోవడం, వారిపై కేసులు నమోదు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా పట్టుకున్న ఎద్దులు , వాటిని తరలిస్తున్న వాహనాలను, డ్రైవర్లను ఇప్పటివరకు అదుపులోకి తీసుకోకపోవడం హిందూ వ్యతిరేక చర్య అని వారు ఆరోపించారు. దగ్గరుండి ఆవులను హత్య చేసేందుకు పోలీసులు సహకరిస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ లో కూడా దోషులను వదిలిపెట్టి బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను అదుపు లోకి తీసుకునేందుకు తీవ్రంగా పోలీసులు శ్రమిస్తున్నారని, ఇలాంటి చర్యలు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్నాయన్నారు. ఖమ్మం జిల్లాలో ఆవులను మితిమీరి ఒకే వాహనంలో ఎక్కించడం వల్ల, తొక్కిసలాటకు గురై దాదావు 12 ఆవులు చనిపోయాయన్నారు. కానీ ఈ విషయాలను బయటకు రాకుండా తొక్కి పెడుతున్నారని,వాటికి పోలీసులదే బాధ్యత అని చెప్పారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన భద్రత కల్పించాల్సిన పోలీసులే.. హిందూ విరోధులుగా వ్యవహరించడం ఏమాత్రం తగదంటూ ఆధారాలతో సహా డీజీపీ గారికి సమర్పించారు. మెదక్ పట్టణంలో ఇప్పటికీ కూడా ఐజి రంగనాథ్ తప్పుడు సమాచారం ఇస్తున్నారని, దోషులను రిమాండ్ చేయకపోయి నప్పటికీ చేస్తున్నట్టు కప్పివుచ్చేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా దోషులను అరెస్ట్ చేయకపోతే తాము రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధపడాల్సి వస్తుందని డీజీపీకి తెలియజేశారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ గారు, మెదక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ గారు, మెదక్ విభాగ్ కార్యదర్శి మల్లేశం గారు డీజీపీని కలిసిన వారిలో ఉన్నారు.

# నందిగామ గౌడ హాస్టల్ భవనానికి వీర్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష విరాళం

చందానగర్,మేజర్ న్యూస్ : గౌడ హాస్టల్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భావన నిర్మాణం కోసం శేరిలింగంపల్లికి చెందిన గౌడ ప్రముఖులు పి.వీర్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష విరాళాన్ని అందించారు. అందుకు సంబంధించిన చెక్కును శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ ఉపాధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, సంయుక్త కార్యదర్శి అశోక్ గౌడ్ లతో కలిసి హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తి గౌడ్ కి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ హాస్టల్ అభ్యున్నతి కోసం కృాఎషి చేసే వారికి యావత్ గౌడ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. యువత భవిష్యత్తుకు హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకు దాతల సహకారం అవసరమని అన్నారు. కార్యక్రమంలో గౌడ హాస్టల్ ప్రముఖులు ప్రతాప్ లింగం గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, శైలజా గౌడ్, ఆయిలి వెంకన్న గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు ఎమ్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కోటి రూపాయలు ఆర్థిక సహాయం

## విద్య వైద్యం కు.. చేయూతనిచ్చే...ఎమ్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్




హైదరాబాద్ ,మేజర్ న్యూస్: పేద విద్యార్థులకు ఎమ్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్అన్నారు. వ్యాపార, సేవా రంగలలో కొనసాగుతున్న ఎమ్.ఎస్.ఆర్ శివరెడ్డి ఇవుడు ఎమ్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు అందించనున్నారు. ఆదివారం నగరంలోని లోని సంస్థ కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు శివరెడ్డి,శిరీష రెడ్డి కలిసి 300 మంది పేద విద్యార్థులకు వారి చదువు నిమిత్తం ఎమ్ఎస్ఆర్ సహాయంతో చెక్కులు అందించారు. పెదలన్నా పేద విద్యార్థులన్నా వారికి అమితమైన ప్రేమ, అయ్యా పాపం.. అంటూ విచారించడం వారికి చేతకాదు. వారికి తెల్సిందల్లా చేతనైన సాయంచేసి చేయూత నివ్వడమే. కొంతమంది మహానుభావుల స్ఫూర్తిగా...గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి పట్టణ ప్రాంతాల్లో ఉన్నవారికి ఉచిత వైద్యం..పేద విద్యార్థులకు సహాయం చేయడం. పెదల ఆకలి తీర్చిడం.పేదలకు సాయమందించ డమే ధ్యేయంగా..ఎమ్.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ముందుకు సాగుతుంది. శివారెడ్డి మాట్లాడుతూ దేవుడు నాకు నలుగురు సహాయం చేసే అదృాఎష్టం కలిగిచడం చాలా సంతోషంగా ఉంది. మేము ఈ ఎమ్.ఎస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంచిగా చదువుకునే విద్యార్థులుకు 10వ తరగతి లో, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు వచ్చి... వారి తల్లిదండ్రులు కులు స్తోమత లేని విద్యార్థులు ప్రతి సంవత్సరం 500 నుండి 1000 మంది విద్యార్థులకు ఎమ్.ఎస్.ఆర్ సహాయత 10,000 రూపాయలు అర్హులైన విద్యార్థులకు అందించబడనుంది. దేనితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి పట్టణ ప్రాంతాల్లో ఉన్నవారికి ఉచిత వైద్యం,పెదల ఆకలి తీర్చిడం, పేదలకు సాయమందించడమే ధ్యేయంగా, ఎమ్.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుంది అని తెలిపారు.







# డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కోరిన హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ . మంగళవారం జోనల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను వారి దృాఎష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా శ్రీ రమణ కాలనీలో రోడ్ల నిర్మాణానికి విధులు కేటాయించాలని ,వరద నీటి కాలువల పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసి పనులు త్వరగా పూర్తి చేసేందుకు సూచనలు చేయాల్సిందిగా కోరారు. ముఖ్యంగా ఏపీ ఎస్సీబీ కాలనీ లోకి వరద రాకుండా పనులను త్వరగా ప్రారంభమయ్యే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్ వరకు వర్షపు నీటి కాలువ త్వరితగతిన ప్రారంభించే విధంగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రాజేందప్రసాద్, సూపరిండింగ్ ఇంజనీర్ అశోక్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి లకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

## తెలంగాణ ఆర్ఎంపి , పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణలోని ఆర్.ఎం.పి.,.పి. ఎం. పి లకు 2009 జీవో నెంబర్ 1273 ప్రకారం శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందించి ప్రభుత్వ వైద్యులు గా గుర్తించాలని తెలంగాణ ఆర్ఎంపి , పిఎంపి సంఘాల ఉమ్మడి వేదిక నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి వేదిక నాయకులు విజ్ఞాన దర్శిని రమేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణలోని ఆర్ఎంపి, పిఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 2008, జీవో నెంబర్ 489 ప్రకారం కమిటీ వేసి దాని నివేదిక ప్రకారం జీవో నెంబర్ 1273 ద్వారా తమని కమ్యూనిటీ పారామెడికల్ గా గుర్తింపు సర్టిఫికెట్లు అందించాడని అన్నారు. మిగిలిన 50 శాతం మందికి శిక్షణ కల్పించి గుర్తింపు ఇవ్వాలని కోరారు. మెడికల్ కౌన్సిల్ వారు తమపై దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారని చెప్పారు. కనుక తక్షణమే ప్రభుత్వం తన హామీ మేరకు తమ వృాఎత్తికి రక్షణ కల్పిస్తూ తమపై మోపిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాము త్వరలో ముఖ్యమంత్రి ,వైద్య మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ లను కలిసి విజ్ఞప్తి చేయనున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చొప్పరి శంకర్ ముదిరాజ్, బాల బ్రహ్మచారి, గట్ల రమా శంకర్, వెంకట్ రెడ్డి ,భాస్కర్, రవిశంకర్ ,ఎండి హుస్సేన్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



ఖైరతాబాద్ నియోజకవర్గం లోని ఖైరతాబాద్ డివిజన్లో ఓల్డ్ సి.ఐ.బి క్వార్టర్స్ లో గల జి.హెచ్.ఎం.సి ప్లే గ్రౌండ్ లో టి పి సి సి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్ పి విజయ రెడ్డి ఆదేశాలతో 16 ఫ్లడ్లైట్లను, 4.38 లక్షల రూపాయల తో అభివృాఎద్ధి పనులు జరుగుతున్నాయి. ఫ్లడ్–లైట్ల పనులను బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలిసి విజయ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/హైదరాబాద్**

# భార్య చేతిలో భర్త హత్య



పాలకవీడు, మేజర్ న్యూస్ : 2009 సంవత్సరంలో మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన ఆరుట్ల చిరంజీవి తండ్రి సోమయ్య వయస్సు 41 సం.రాలు గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన రాయి అరుణను ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత లాక్ డౌన్ నుండి చిరంజీవి ఏ పని వెళ్లకపోవడంతో అరుణ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తుండడంతో అనుమానంతో వేధిస్తూ స్కూల్ మాన్పించి పెద్దల సమక్షంలో రాజీ పడినాడారు. అరుణ తరుపు బంధువులు చిరంజీవితో గొడవ పడి తాళ్లతో కట్టివేసి కర్రలు, రాళ్లతో విచక్షణ రహితంగా కొట్టడంతో కుడి కాలు విరిగి, ఎడమ కాలు, ఇతర శరీర భాగాలకు రక్త గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి రెండో అన్న ఆరుట్ల నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి. చరమంద రాజు విచారణ చేపట్టారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరలపై కేసు నమోదు

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొరటికల్ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 7 ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చందా వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను చేసిన అక్రమంగా తరలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

# బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించిన నాబార్డు డిడియం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని మాచారం గ్రామాలలో ఏపీజీవిబి బ్యాంక్ మిత్ర కేంద్రాలను ఏపీజీవిబి ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ జగదీష్ ఆధ్వర్యంలో నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంక్ మిత్ర కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఎలిషా, బ్యాంకు మిత్రలు ఒగ్గు సుధ, నకేరకంటి రజిత, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన శిక్షణ కార్యక్రమం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : పిహెచ్‌సి రావులపల్లి పరిధిలో జూన్ 20వ తేది జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమమును విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమమును మంగళవారం మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనములో నిర్వహించారు. ఈ కార్త్యమంని ఉద్దేశించి ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సురేందర్, మండల విద్య అధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ 1 నుండీ 19 సంవత్సరాల లోపు పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్ర 400 ఎంజిని మాత్ర విద్యార్థులకు వేయించాలని కోరారు.. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశము పరిశుభ్రంగా ఉంచి త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు నులిపురుగుల వలన శరీరంలో రక్తహీనత, అలసట, పిల్లల పెరుగుదల లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సైదమ్మ,జానకమ్మ ,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహా చారి, విజయ్ కుమార్, భూమిక, మౌనిక, సరిత ఏఎన్ఎంలు రజిత, స్వాతి భారతి శైలజ, జయమ్మ ,రూప కమల, నాగమణి, ఆఫ్రీన్, మని ఉమ ,వివిధ గ్రామాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతపల్లి :** 1-19 వయసుగల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు



అంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా ఇవ్వబడుతుందని చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ .శ్రీదేవి అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి మాత్రలు ప్రభుత్వము ఉచితంగా ఇస్తుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్. శ్రీదేవి తెలిపారు.. 20వ తేదీ గురువారం స్కూల్లో, అంగన్వాడి సెంటర్లలో, జూనియర్ కాలేజీలలో పంపిణీ చేస్తున్నట్లు శ్రీదేవి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బంది ఉన్నారు.

# జాన్‌పహాడ్ దర్గా వరకు ఆర్టీసి బస్సు నడపాలి

## గిరిజనశక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్

పాలకవీడు మేజర్ న్యూస్ః మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న జాన్‌పాడ్ దర్గా వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని గిరిజన శక్తి స్టేట్ సెక్రటరీ కేశావత్ మధు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ డిపో మేనేజర్ బుల్లెద్దు పాల్‌కు వినతి పత్రం అందజేశారు. మధు నాయక్ మాట్లాడుతే ఆర్టీసీ వారు జాన్ పహాడ్ దర్గా వరకు ఆర్టీసీ బస్సును నడపకుండా జాన్ పహాడ్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సు వస్తుందని ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని మహంకాళి గూడెం రావిపాడు దర్గా శూన్యపాడు కల్మెట్ తండ ప్రజలు బస్సులేక ఇబ్బంది పడుతున్నారని వెనువెంటనే ఆర్టీసీ బస్సు దర్గా వరకు నడపాలని కోరారు. వారు వెంటనే స్పందించి దర్గా వరకు బస్సు నడుపుతామని హామీ ఇచ్చారు.



# బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్‌గా అవార్డు అందుకున్న చెన్న లక్ష్మణ్




భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః తెలంగాణ రీజియన్ రోటరీ క్లబ్ బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్‌గా అవార్డు అందుకున్న చెన్న లక్ష్మణ్. గత రెండు రోజులుగా భద్రాచలంలో శంకరాభరణం పేరిట జరిగిన రోటరీ క్లబ్ అవార్డు ఫంక్షన్‌లో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా చెన్న లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ సేవలను గుర్తించి రోటరీ క్లబ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ భూషిరెడ్డి శంకర్‌రెడ్డి చేతుల మీదగా శాలువాతో ఘనంగా సత్కరించి అవార్డును అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాటలాడుతు యాదాద్రిభువనగిరి జిల్లాలో అయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం జరిగినదని తెల్పారు. అనంతరం చెన్న లక్ష్మణ్ మాటలాడుతు తాను పేద ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. తనకు అవార్డు రావడానికి అందుకు సహకరించిన రోటరి క్లబ్ సభ్యులకు కూడ ధన్యవాదంలు తెల్పారు. రాబోయో రోజులలో కూడ అందరి సహకారంత ముందుకు సాగుతానని తెల్పారు.

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా సమావేశంను జయప్రదం చేయండి

## – నోముల రవీందర్



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ ః ఈనెల జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా సమావేశంను జయప్రదం చేయాలని మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన మండల సమావేశంనకు ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు ఎండి షానూర్ బాబ పాల్గోని మాటలాడుతు ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాల్గోంటున్నారని, ముఖ్యంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యలపైన చర్చించడం జరుగుతుందని తెల్పారు. అందుకు జిల్లా సమావేశంను అందరు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు షేక్ అజీత్,మండల ప్రదాన కార్యదర్శి గుర్రం మల్లేష్ నేత,మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,మండల సహయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్,మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల నాగరాజు,మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# విద్యుదాఘతంతో నాలుగు పాడి గేదెలు మృతి

మునగాల,మేజర్‌న్యూస్:మండల పరిధి లోని కృష్ణా నగర్ లో నాలుగు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన భూక్యా శంకర్,గుగులోతు వెంకటేశ్వర్లు కు చెందిన నాలుగు గేదె లు మేతకు వెళ్ళగా విద్యుత్ తీగలు తగలడం తో మృతి చెందాయి. గేదెల విలువ 2 లక్షలు ఉంటుదని ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు.

సూర్య



# భువనగిరి కోటను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్లు



భువనగిరికలెక్టరేట్ మేజర్న్యూస్ఃతెలంగాణ దర్శినిలో భాగంగా ఐఏఎస్-2023 బ్యాచ్‌కు చెందిన ఏడుగురు అసిస్టెంట్ కలెక్టర్లు కుమారి ఎన్ ఉమా హారతి,అజ్మేరా సకేత్ కుమార్,కుమారి గరియా నరుల,అభిజ్ఞాన్ మాలవీయ,అజయ్ యాదవ్, మృషాల్ శ్రేష్ఠ.ఇ.ఎస్.ఎన్.డి మనోజ్‌లు జిల్లా కేంద్రంలోని భువనగిరి కోటను సందర్శించినారు.వారి వెంట స్టేట్ నోడల్ అధికారి పెద్దబోయిన శ్రీనివాస్,ఆదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జి.సురేష్,ఆలేరు ఎంఆర్వో శ్రీనివాస్,టూరిజం డిపార్ట్మెంట్ గైడ్ వినోద్ ఉన్నారు.

# నేటికి మాంటోస్సోరి స్కూల్ తెరవలేదు



**– రాము**

భువనగిరి మేజర్న్యూస్ఃవిద్యా సంవత్సరం ప్రారంబం అయిన కూడ జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి స్కూల్ తెరవలేదు అని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిఈవో కార్యలయంలో ఇంచార్జ్ అధికారికి వినతి పత్రంను అందజేసారు.పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

# హిందూ మనోభావాలను కించపరిస్తే ఊరుకునేది లేదు

**– అంబటి తరుణ్‌రెడ్డి**



భువనగిరి మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో ఎవరు కూడ హిందూ మనోభావాలను దెబ్బతినే విధంగా మాటలాడిన,ప్రవర్తించిన ఊరుకునేది లేదని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు తరుణ్‌రెడ్డి అన్నారు.భారతీయ యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంనకు రాష్ట్ర అధ్యక్షులు తరుణ్‌రెడ్డి పాల్గోని మాటలాడుతు దేశంలో గాని,రాష్ట్రంలో గాని ఎవరు కూడ హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించిన బిజెవైఎం ఊరుకునేది లేదని హెచ్చరించారు.బక్రిద్ పండుగ సందర్భంగా ముస్లీంలకు శుభాకాంక్షలు తెల్పి సందర్భంగా సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వెంటనే హిందువులకు క్షమాపణ చేప్పాలని డిమాండ్ చేసారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పడం జరిగినదని తెల్పారు.పద్మావతి రెడ్డి క్షమాపణలు చేప్పకుంటే బిజెవైఎం ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమములో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బాలరాం,జిల్లా అధికార ప్రతినిధి మంగు నర్సింహ్మారావు,రమేష్,మేడి కోటేష్,పుల్ల శివ కుమార్,నవీన్ రావుల సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# కారోబార్, బిల్ కలెక్టర్ సిబ్బంది పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**– వడ్డేబోయిన వెంకటేశ్**



భువనగిరి మేజర్న్యూస్ఃకారోబార్,బిల్ కలెక్టర్ మరియు సిబ్బందికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతు జిల్లా పంచాయితి అధికారికి వినతిపత్రంను అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన వెంకటేశ్ మాటలాడుతు గత 5 నెలల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలు,మరియు సమ్మెకాలంలో వేతనాలను కూడ వెంటనే చెల్లించాలని ప్రభుత్వంను డిమాండ్ చేసారు.జీవో-51ను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి కుదుల లింగాస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు బోపతి బాల చందర్,కట్కూరి స్వామి,దేవుళ్ళ స్వామి,పి.స్వామి పాల్గోన్నారు.

## వరంగల్‌లో జరిగే 30 ఏళ్ల మాదిగల

# ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

**ఎమ్మార్పీఎస్**



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మంగళవారం నాడు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీస్, ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ముఖ్య కార్యకర్తల ఎంఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ మచ్చ ఏడుకొండలు మాదిగ అధ్యక్షతన జరిగిన సమవేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ సంయుక్తంగ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లు షెడ్యూల్ కులాలలోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని ఆస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని తెలిపారు. నూతనంగా కేంద్రంలో అధికారం లోకి వచ్చిన నరేంద్ర మోడీ ఎన్డీయే ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జులై 7న ఎమ్మార్పీఎస్ శ్రేణులు నల్ల షర్టు, బ్లాక్ పాయింట్ డ్రెస్ కోడ్‌తో జులై 7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జీ సంద్ర నాగరాజు మాదిగ, దైద రవి మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ మాదిగ, కలకొండ హరీష్ మాదిగ, రావులపటి శ్రీను, మాదగ మంద అంజి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం వాయిదా

పెన్‌పహాడ్, మేజర్న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో మంగళవారం నిర్వహించవలసిన సర్వసభ్య సమావేశం కోరం పూర్తి కాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు తెలిపారు.

# చండూరు ఎంపీపీగా అవ్వారి గీత

**నియామకపత్రం అందిస్తున్న ఆర్డీవో సుబ్రహ్మణ్యం**





చండూర్ మేజర్ న్యూస్ః ఎంపీపీగా గట్టుప్పల్‌కు చెందిన ఎంపిటిసి సభ్యురాలు అవ్వారి గీతా శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిక పక్రియను నిర్వహించారు. 5గురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు హాజరయ్యారు. అవ్వారి గీతను ఎంపీపీగా ఎన్నుకునార్రు. ఎంపీటీసీలు పెందోట వెంకటమ్మ, మాజీ ఎంపీపీ పల్లె కళ్యాణితో పాటు మరో ముగ్గురు కాంగ్రెస్ ఎంపిటీసీలు సమావేశానికి గైర్హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నిక సమావేశం గతంలోనూ నిర్వహించినప్పటికి కోరం లేక వాయిదా పడింది. ఈ సారి కోరంతో సంబంధం లేకుండా వచ్చిన సభ్యులలోనే మెజారిటీ ఆధారంగా ఎంపికను చేపట్టారు. వైస్ ఎంపీపీగా ఉన్న అవ్వారి గీతా శ్రీనివాస్ ఇన్చార్జి ఎంపీపీగా ఉంటూ ఇప్పుడు పూర్తి స్థాయి ఎంపీపీ బాధ్యతలు చేపట్టారు. త్వరలో వైస్ ఎంపీపీకి రాజీనామా చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో అనురాధ, సూపర్ ఇండెంట్ మురళి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు గోరిగా సత్తయ్య, చెరుపల్లి భాస్కర్, కావలి మంగమ్మ, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**ఎమ్మెల్యే బాలునాయక్**



దేవరకొండ, మేజర్న్యూస్ ః దేవరకొండ పట్టణంలోని 15,16,1,13 వార్డులలో పర్యవేక్షించి పాత బజార్‌లో ప్రభుత్వ కార్యాలయ నిర్మాణం కోసం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాలను పరిశీలించి పలు వార్డుల సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ వార్డు అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనిస్తూ ప్రతి వార్డులో కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తదితర అభివృద్ది పనులు చేపడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహా, వైస్ చైర్మన్ రహల్ అలీ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు హ నృంతు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణచ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, కౌనిలర్లు భూదేవి సైదులు, జయ ప్రకాశ్, గాజుల మురళీ, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదతరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ ద్వారానే దళితులకు ధైర్యం

## కూనమనేని సాంబశివరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా: ఈ దేశంలో దళితులకు కమ్యూనిస్టు పార్టీ ద్వారానే ధైర్యం వచ్చిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు గారు అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు మొదటి రోజు మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడాతూ ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సమాజంలో దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్ష పోవాలంటే లాల్ నీల్ ఒక్కటే మార్గమని ఆ ధైర్యాన్ని ఇచ్చేది మార్క్సిజం అంబేద్కర్ సిద్ధాంతం ఒకటేనని అన్నారు ఈ సమాజంలో సంపదను సృష్టించే శ్రమైక జీవన విధానంలో మమేకమైన వారే దళితులని సమాజం శ్రమదార అభివృద్ధి జరుగుతుందని తెలిపారు రాజ్యాంగంలో అనేక రకాల హక్కులను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచారని ఆ హక్కులన్నీ సాధించడం కోసం పోరాటం ఒక్కటే మార్గమని ఆ పోరాట మార్గంలో కమ్యూనిజం అంబేద్కర్ ఇజం ఆచరించడం ద్వారా పోరాటంలో విజయం సాధిస్తామని అన్నారు వివక్ష లేని సమాజం సాధించడం కోసం వర్గాలు లేని సమాజాన్ని సాధించడం కోసం మార్క్స్ చూపించిన వర్గ పోరాటం సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చూపించిన కుల రహిత సమాజాన్ని సాధించడం కోసం దళిత హక్కుల పోరాట సమితి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మూడు రోజులు సాగే ఈ శిక్షణ తరగతులు దళిత సమాజం మార్పు కోసం దోహదపడతాయని ఆశించారు దేశంలో మతోన్మాదం కులం మాదం పెరుగుతున్న ఈ సందర్భంలో సహజంగానే మతం అనే ఒక మత్తు సమాజంలో చొచ్చుకుపోయిందని దాన్ని తొలగించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంత ఉందో అంబేద్కర్ వారసుల పాత్ర అంతే ఉందని అంబేద్కర్ మార్క్స్ వారసులుగా దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలుగా సమాజం మార్పు దిశగా మనమంతా ప్రయాణించాలని కోరారు గత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చిందని గత ప్రభుత్వంలో పదిహేనులుగా సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లాయని అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పౌరులపై ఉందని అన్నారు అదేవిధంగా విద్య ఉపాధి వైద్యం అవకాశాలను ప్రభుత్వం ఉచితంగా కల్పించిన నాడే వివక్ష అనేది పోతుందని వివక్ష లేని చదువులు కోసం కామన్ స్కూల్ విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు ఈ రోజుల్లో కూడా ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్షపూరిత సమాజాన్ని మార్చడంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలు కంకణబద్ధులై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ ప్రభుత్వం లో అనేక రాష్ట్రాలలో ఎస్సీ లపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని మతోన్మాద సంఘ పరివారశక్తులను ఎదుర్కోవడంలో అంబేద్కర్ మార్క్స్ సిద్ధాంతం జోడించి ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందని ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు దళితులు భాగస్వామ్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,డి హెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు కె ఏసురత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి, బోలగానీ సత్యనారాయణ, ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏషాల అశోక్, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, కొల్లూరు రాజయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, యాదగిరిగుట్ట సిపిఐ మండల కార్యదర్శి కళ్ళపెల్లి మహేందర్, బొమ్మలరామారం మండల సెక్రెటరీ అనేమైన వెంకటేశం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్, వడ్లకొండ భారతమ్మ ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు మునుకుంట్ల నరసమ్మ ఆరే పుష్ప, డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎంజాయ్ హేమలత డిహెచ్పిఎస్ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి మద్దూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వాయు పుత్రునికి ఆకు పూజ




యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు వాయు పుత్రునికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్క రిణి చెంత గల వాయు పుత్రునికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో వాయు పుత్రునికి ఆకు పూజ నిర్వహించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 35,51,093.

# అంగన్వాడీ రిటైర్మెంట్ బెనిఫిట్‌లను ప్రభుత్వం తక్షణమే పెంచాలి

## ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను



మునుగోడు, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ రిటైర్మెంట్ బెనిఫిట్ లను ప్రభుత్వం తక్షణమే పెంచాలని ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సీడీపీఓ కవితకు అంగన్వాడీ టీచర్లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలైనటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడి టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 500000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం అంగన్వాడి టీచర్లకు 18,000 వేతనం చెల్లించాలని కోరారు. 24 రోజుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని ,అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని పేర్కొన్నారు. 60 సంవత్సరాల లోపు వారిని వాలంటరీ రిటైర్మెంట్ కు అనుమతించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ఆయాల భర్తీలో కారణ్య నియామకాలు జరపాలి అని అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో మండల అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, కార్యదర్శి నెల్లికంటి అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు పారిజాత, సహాయ కార్యదర్శి, ఈన్నసమ్మ లు ఉన్నారు.

***చింతపల్లి :*** అంగన్వాడి టీచర్లకు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు 10



లక్షలు హెల్పర్‌కు ఐదు లక్షలు ఇవ్వాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసారు. ఈరోజు మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో చింతపల్లీ సిడిపిఓ లావణ్యకి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు జి.రమణ మాట్లాడుతూ గతంలో 24 రోజుల సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 18000 అంగన్వాడీలకు వేతనం చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రస్తుతం హెల్పర్ కు 50 వేలు టీచర్లకు లక్ష రూపాయలు ఇవ్వడం అన్యాయమని అన్నారు. గతంలో 24 రోజుల సమ్మె చేస్తే నేటికీ సమ్మె కాలము వేతనం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్ప వేతనాల పెరగడం లేదని ఆందోళన తెలిపారు. ప్రభుత్వ వెబ్సైట్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేయడం వల్ల ఎలాంటి సంక్షేమ పథకాలు నోసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వము ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు అంగన్వాడి టీచర్లను ,ఆయాలను అర్హులుగా ప్రకటించాలని కోరారు .నూతన ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీలతో చర్చలు జరిపి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు పద్మావతి, జి.అంజలి,ప్రమీల పాల్గొన్నారు.

# వానాకాలంలో వరి పంటలో మెలకువలపై అవగాహన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : వానాకాలంలో వరి పంటలో తీసుకోవాల్సిన మెలకువలపై మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డాక్టర్ ఎల్ కృష్ణ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ కుమార్ మొక్కజొన్న పంటలో మెలకువలు గురించి వివరించగా, అదేవిధంగా ఆర్గానిక్ వరి వ్యవసాయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఐసిఏఆర్ అవార్డు గ్రహీత రైతు లావణ్య వారి యొక్క అనుభవాలను తెలియజేశారు. అనంతరం సంగారెడ్డి జిల్లాకు చెందిన జనార్ధన్ అనే రైతు వరిసాగులో తమ అనుభవాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తల యొక్క సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి కృష్ణసందీప్, క్లస్టర్ ఏఈఓ డి.సంధ్య సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు యర్రంశెట్టి మురళి, ధరావత్ నగేష్, రంగినేని శంకరయ్య, రమేష్, భూక్య లాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నిర్మించి గతేడాది ప్రారంభించబడిన శ్రీ సీతారామచంద్ర దుర్గా మహేశ్వర దేవాలయం నిర్మాణం జరిగి మొదటి వార్షికోత్సవ వేడుకలు వేద పండితులు ఇరువంటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణకర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, యజ్ఞం, హోమగుండం, శ్రీ సీతారామ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణ మహోత్సవాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామస్థుల ఇళ్లకు బంధువుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తమండలి, భజనబృందం, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వ యోగ వరదాయిని!

**● కంట్రీ క్లబ్ ఆధ్వర్యంలో యోగా మహోత్సవ్ :రాజీవ్ రెడ్డి ● యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఇంటర్నేషనల్ యోగా ట్రైనర్ సిమ్రాన్ అహుజా ● భారత్లో కంట్రీ క్లబ్ ప్లాటినం గ్లోబల్ మెంబర్ షిప్ కార్డ్ ఆవిష్కరణ**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బేగంపేటలోని కంట్రీ క్లబ్ హైదరాబాద్ వేదికగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మంగళవారం ఇక్కడ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ మిస్ ఇండియా, ప్రముఖ అంతర్జాతీయ యోగా ట్రైనర్ సిమ్రాన్ అహుజాతో కలిసి కంట్రీక్లబ్ సియండి వై. రాజీవ్ రెడ్డి యోగా సెషన్ను ప్రారంభించారు. ఇదే వేదికగా రాజీవ్ రెడ్డి ప్రతిష్టాత్మక కంట్రీ క్లబ్ వి.ఐ.పి ప్లాటినం గ్లోబల్ సభ్యత కార్డ్ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిమ్రాన్ అహుజా కొన్ని యోగా ఆసనాలను ప్రదర్శిస్తూ ప్రత్యక్ష సెషన్ను నిర్వహించింది. ముఖ్యంగా హఠ యోగా, ప్రాణాయామాలు, యోగా నిద్ర, సూర్య నమస్కారాలు, చంద్ర నమస్కారాలతో ఔత్సాహికులకు శిక్షణ అందించింది. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ. సంప్రదాయ తత్వశాస్త్రం మూలాలను గౌరవిస్తూ ఆరోగ్యానికి, ఫిట్నెస్కు ప్రాధాన్యతనిచ్చే కంట్రీక్లబ్ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కంట్రీ క్లబ్ ప్లాటినం గ్లోబల్ మెంబర్ షిప్ కార్డ్ను కూడా విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 180 కంటే ఎక్కువ దేశాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన ప్రజలు యోగాను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరువుకోవాలనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా భారతదేశంలోని కంట్రీ క్లబ్లలో వివిధ ఈవెంట్లు, సెషన్లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇక దిగ్గజ క్రీడా ప్రముఖులైన కపిల్ దేవ్,




సునీల్ గవాస్కర్, మేరీ కోమ్, సానియా మీర్జా, పి.వి. సింధు, నిఖత్ జరీన్లతో అనుబంధం కలిగి ఉండడం గర్వంగా బావిస్తున్నామన్నారు. మాజీ మిస్ ఇండియా, ప్రముఖ అంతర్జాతీయ యోగా ట్రైనర్ సిమ్రాన్ తన అభిప్రాయాలను పంచుకుంటూ...ప్రస్తుతం ప్రపంచదేశాలు సైతం భారత్ వైపు చూస్తున్నాయంటే ఇందులో యోగా కూడా ఒక కారణమేనని అన్నారు. యూఎస్ వంటి అగ్రదేశాల్లో యోగా భాగమైందని, అధునాతన ఫిట్నెస్ వ్యాయామాలకు బదులుగా వివిధ దేశాల్లో యోగాను అనుసరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఒక్కో ఆసనం ఒక్కో ఆరోగ్య సంరక్షణకు కేంద్రాలుగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు.

## చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలం

**– బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి – ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని ప్రజాసంఘాల డిమాండ్**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా వారికి మాత్రం రక్షణ లేకుండాపోతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలావురం రాజశేఖర్, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ఐద్వా మండల కార్యదర్శి వి. కరుణ డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో 6 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ రాలే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లు డ్రైవర్ బలరాం తల్లితో పాటు నిద్రిస్తున్న ఆరేళ్ల పాలికను ఎత్తుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడి హతమార్చాడు. ఆ మానవ మృాఎగాన్ని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, చట్టాలపై భయం ఉంటేనే వేధింపులకు కళ్లెం వేయగలమని అశ్లీలసైట్లు, వీడియోలతో యువత చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తిక్, ఐద్వా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సుగుణ, సీఐటీయూ నాయకులు పి. శంకర్, సతీష్, అనిత, మౌనిక, కవిత, దీప్తి, రాజు, మల్లేష్, మాధవి, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో డ్రైనేజీ, నీటి పైప్ లైన్ సమస్యలను పరిష్కరించండి

**జలమండలి జనరల్ మేనేజర్కు కార్పోరేటర్ కళ్లెం వినతి**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃహయత్నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీ పూర్తి స్థాయిలో భూగర్భ డ్రైనేజీ, మంచి నీటి పైప్ లైన్ సదుపాయం లేకపోవడ వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించాలని కార్పోరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సభ్యులు గాలయ్యగౌడ్, జంగారెడ్డి, మురళీధర్రెడ్డి, నర్సింహ్మారెడ్డి, బాబుల్రెడ్డి, కళ్యాణ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సి.ఎం. కె.సి.ఆర్.ను కలిసిన పాతబస్తీ బి.ఆర్.ఎస్.యువ నేత పంకజ్ షిండే



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః పాత బస్తీకి చెందిన బి.ఆర్.ఎస్. యువ నాయకుడు,శ్రీ ఓంకార్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పంకజ్ షిండే, ప్రత్యేకంగా ఏర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా మాజీ సి.ఎం. కె.సి.ఆర్.గారినికల్సి ఆయననుంచి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పంకజ్ షిండే మాట్లాడుతూ పాతబస్తీలో బి.ఆర్.ఎస్. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. మాజీ సి.ఎం. కె.సి.ఆర్.ను కల్సి ప్రత్యేకంగా ఆశీస్సులు తీసుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని, తెలంగాణ రాష్ట్రంలో తిరిగి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం వస్తుందని,మళ్ళీ తెలంగాణ రాష్ట్ర సి.ఎం.గా కె.సి.ఆర్.గారు అధికారంలోకి వస్తారని ఆయన జోస్యం పలికారు.

## కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ 82 రోజుల హుండీ ఆదాయం లెక్కింపు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ ;మంగళవారము శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన హుండీలు విప్పి లెక్కించగా భక్తుల ద్వారా రూ.32,89,015 –00అమెరికా డాలర్లు329 ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ వెల్లడించారు. లెక్కింపు కార్యక్రమము టి. శేఖర్, దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమీషనరు వారి పర్యవేక్షణలో, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, ఆలయ చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి, ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్ ,మేక సురేందర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసూదన్ సాగర్, చీర తిరుమలేష్, గోగిరెడ్డి అంజిరెడ్డి, గూడూరు మధుసూదన్ రెడ్డి, చేగోని సురేష్ గౌడ్, మేకల యాదగిరి, బిల్లకంటి కిరణ్ కుమార్, ముద్దా కళ్యాణ్ చక్రవర్తి, శ్రీమతి సాంబరాజు శైలజ, ఆలయ అర్చకులు, సిబ్బంది, శ్రీ భ్రమరాంబికా సేవా సమితి వాలాంటీర్లు, భక్తులు తదితరుల సమక్షములో నిర్వహించడం జరిగింది.

## మల్కాజ్గిరి ఎంపీ ఈటలను కలిసిన కార్పొరేటర్ వంగా



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మల్కాజిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా బిజెపి నుంచి భారీ మెజారిటీతో గెలుపొందిన ఈటల రాజేందర్ జమున ని చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల గెలుపులో చంపాపేట్ డివిజన్ ప్రజలు, ఓటర్ మహాశయులు, నాయకులు, కార్యకర్తల ఆశీర్వాదం ఫలితంగా ఘన విజయం సాధించినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా సహకారంతో చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాల అభివృాఎద్ధి కి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి రవీందర్ రెడ్డి ,బీజేపీ సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి ,లింగాల దశరథ్ గౌడ్ ,సుంకరి రమేష్ గౌడ్, బీజేపీ మహిళా అధ్యక్షులు రజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## 21న జావేద్ అలీ మ్యూజిక్ కాన్సర్ట్

**– మైమరిపించే సంగీతాన్ని ఆస్వాదించండి**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : హంగామా డిజిటల్ మీడియా ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, స్కిల్బాక్స్తో కలిసి హైదరాబాద్లోని ప్రిజంలో ఈనెల 21వ తేదీన ప్రముఖ నేపథ్య గాయకుడు జావేద్ అలీ మ్యూజిక్ కాన్సర్ట్ నిర్వహిస్తుంది. టికెట్లు స్కిల్బాక్స్లో అందుబాటులో ఉన్నాయి. వరల్డ్ మ్యూజిక్ డే ఫెస్టివల్లో భాగంగా ఈ సంగీత ఉత్సవం జరుగుతుంది. ఇది ఐదో సీజన్. ఈ షో రాత్ర 8 గంటలకు ప్రారంభం కానుంది. జోధా అక్బర్ నుంచి వచ్చిన అందమైన 'జాష్న్–ఈ–బహారా', పుష్ప నుంచి 'శ్రీవల్లి', బజరంగీ భాయిజాన్లోని 'తు జో మిలా' హిట్ సాంగ్స్ అలరించనున్నాయి. ఈ సందర్భంగా హంగామా డిజిటల్ మీడియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌమిని పాల్ మాట్లాడుతూ జావేద్ అలీ మంత్రముగ్ధమైన సంగీతాన్ని హైదరాబాద్కు తీసుకు వస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇది తప్పకుండా సంగీతం, ఆనందంతో కూడిన రాత్రగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

# విలాసాల కోసం సెల్ ఫోన్ చోరీలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జల్సాలు, విలాసవంతమైన జీవితం కోసం అలవాటు పడిన ఇద్దరు మిత్రులు వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటన సుల్తాన్ బజార్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ మేరకు మంగళవారం పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, ఇన్ స్పెక్టర్ శ్రీనివాసచారి, డీఎస్ ఐ నరేష్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. యాకత్ పుర ప్రాంతానికి చెందిన ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్, అబ్దుల్ అర్వాజ్ లు చిన్ననాటి స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన వీరు సులువుగా డబ్బును సంపాదించాలనే క్రమంలో మొబైల్ ఫోన్ లను దొంగతనం చేస్తూ వాటి ద్వారా వచ్చిన సొమ్ముతో జల్సా జీవనం గడువుతున్నారు. ఈ క్రమంలో ఈనెల 15వ తేదీన వీరు చాదర్ఘట్ లోని రోజ్ బేకరీ ప్రాంతంలో ఓ క్యాబ్ డ్రైవర్ వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ను, వాలెట్ను స్నాచింగ్ చేసి అక్కడి నుంచి పరారయ్యారు .అదేరోజు కోఠిలోని లక్ష్మీ విలాస్ బ్యాంక్ ఫుట్పాత్ పక్కన ఓలా క్యాబ్ డ్రైవర్ ఫోన్ మాట్లాడుతుండగా ,ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్ డ్రైవర్ చేతిలోని ఫోను లాక్కొని పరారయ్యాడు, దీంతో అదే రోజు క్యాప్ డ్రైవర్ మీర్జావురి సన్నత్ సైమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన క్రైమ్ సిబ్బంది ... సి సి టీవీ ఫుటేజీలను వివిధ కోణాలలో పరిశీలించారు. ఈ తరుణంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ,మొబైల్ స్నాచింగ్ పాల్పడిన ఇబ్రహీం షేక్ రసూల్ ఖాన్, అబ్దుల్ అర్వాజుల్ ను మంగళవారం ఉదయం గుజరాత్ గల్లీలో చోరీ చేసిన మొబైల్ ను విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా క్రైమ్ పోలీసులు వారిని పట్టుకున్నారు. అనంతరం వారిని తమదైన శైలిలో విచారించగా .. కోఠి పరిధిలో జరిగిన చోరేనే కాకుండా ,చాదర్ ఘాట్ లో జరిగిన మొబైల్ చోరీలను గుర్తించారు. ఇద్దరి నిందితుల వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లను, ఒక వ్యాలెట్, ఒక టీవీఎస్ రైడర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు పాత నేరస్తులు, గతంలో వీరిపై అబిడ్స్, ఫలక్ నామ, రైన్ బజార్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదయినట్లు గుర్తించారు. వీరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.

## రిచ్ సహకారంతో మహిళల కోసం స్టెమ్ స్కాలర్షిప్, మెంటర్షిప్ ప్రోగ్రామ్ ప్రకటించిన సింజీన్

హైదరాబాద్: మేజర్ న్యూస్; ప్రముఖ ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్, డెవలప్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ అయిన సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) లో మహిళల కోసం రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) సహకారంతో స్కాలర్షిప్, మెంటరింగ్ మరియు ఇండస్ట్రీ ఓరియంటేషన్ యొక్క రెండవ కోహోర్ట్ను ప్రకటించింది. ఈ కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలలోని టైర్ 2,3 సంస్థలలో స్టెమ్ సబ్జెక్టులను అభ్యసించే మహిళలకు పరిశోధనా సంస్థలు, కంపెనీలలో పరిశ్రమ అనుభవాన్ని పొందేందుకు , మార్గదర్శక మద్దతును పొందేందుకు వారికి స్కాలర్షిప్లను అందిస్తుంది.మొత్తం 549 అప్లికేషన్లలో, 216 ప్రొఫైల్లు అకడమిక్ మెరిట్, సామాజిక-ఆర్థిక నేపథ్యం ,స్టెమ్ విభాగాల ఆధారంగా షార్ట్లిస్ట్ చేయబడ్డాయి. వారి విజయాలు, పరిశోధనా అభిరుచులను అంచనా వేయడానికి 151 మంది విద్యార్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి, డాక్టర్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెక్రటరీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీ కె. సీతా లక్ష్మి, సైంటిస్ట్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్, భారత ప్రభుత్వం డాక్టర్ విశాల్ చౌదరి; వైస్ ప్రెసిడెంట్, బయోఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్, సింజీన్ ఇంటర్నేషనల్ డాక్టర్ శ్రీదేవి కంభంపాటి, మిషన్ డైరెక్టర్, బయోకాన్ ఫౌండేషన్ డాక్టర్ అనుపమ శెట్టి విచ్చేసారు. సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నుండి బయోఫార్మాస్యూటికల్ డెవలప్మెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీదేవి కంభంపాటి మాట్లాడుతూ ప్రోగ్రామ్ మొదటి బ్యాచ్ ఎందం ఫలితాలతో సంతోషిస్తున్నామని, స్టెమ్ సబ్జెక్టుల్లో మహిళలను ప్రోత్సహించడం కేవలం లింగ సమానత్వాన్ని సాధించడమే కాదు-ఇది ఆవిష్కరణను తెరవడం, విభిన్న దృక్కోణాలు సృజనాత్మకత తీసుకువస్తాయని అన్నారు. ఉమెన్ ఇన్ స్టెమ్ ప్రోగ్రాం యొక్క మొదటి కోహోర్ట్ నుండి అక్షితా కులశ్రేష్ఠ మాట్లాడుతూ నా అకడమిక్ , కెరీర్ ఎదుగుదలకు మూలస్తంభంగా సింజీన్ ఇంటర్నేషనల్ నుండి నరసింహా రెడ్డి దొండేటి మరియు సునీల్శేఖర్ యాపర నుండి వచ్చిన మెంటర్షిప్ సపోర్ట్ నిలిచింది. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ (రిచ్) యొక్క సీఈఓ శ్రీమతి ర్ష్మి పింపాలే మాట్లాడుతూ సింజెన్తో కలిసి మేము సాధించిన ప్రభావాన్ని వెల్లడించడానికి నేను సంతోషిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమాన్ని రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్, బయోకాన్ ఫౌండేషన్ మరియు సింజీన్ సైంటిఫిక్ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించాయి.

## ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఒక్కో షేరుకు ధర ను 48.30 నిర్ణయం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎల్ఈడీ వీడియో డిస్ప్లేల డిజైన్, డెవలప్మెంట్ మరియు తయారీలో గ్లోబల్ లీడర్ అయిన ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, జూన్ 12, 2024 నాటి ప్రిలిమినరీ ప్లేస్మెంట్ డాక్యుమెంట్ను తమ బోర్డు ఆమోదించిందని మరియు దరఖాస్తు ఫారమ్ను ఆమోదించిందని ప్రకటించింది. ఇష్యూ జూన్ 12, 2024న ఇష్యూ ప్రారంభానికి అధికారం ఇచ్చింది. ఇంకా, ఇష్యూ యొక్క ఫ్లోర్ ధరను కంపెనీ ఆమోదించింది, రూ. 48.30/- సెబీ ఐసిడిఆర్ రెగ్యులేషన్స్లోని రెగ్యులేషన్ 176 ప్రకారం నిర్దేశించిన ధర సూత్రం ఆధారంగా ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.ఫిరోజ్పూర్ డివిజన్లోని ప్రధాన మరియు ముఖ్యమైన స్టేషన్లలో కోచ్ గైడెన్స్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటు కోసం ఉత్తర రైల్వే జోన్లోని ఫిరోజ్పూర్ డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకున్నట్లు ఇటీవల కంపెనీ ప్రకటించింది. పేర్కొన్న వర్క్ ఆర్డర్ యొక్క మొత్తం విలువ రూ. 3,04,95,149.54/-. ఇంకా, హాపా స్టేషన్లో మరియు సిస్టమ్ పనిని పూర్తి చేసినందుకు కంపెనీ పశ్చిమ రైల్వే జోన్లోని రాజ్కోట్ డివిజన్ నుండి లెటర్ ఆఫ్ కంప్లీషన్/ఇన్స్టాలేషన్ సర్టిఫికేట్ను అందుకుంది. ఇంతకుముందు, కంపెనీ ఒక అనుబంధ సంస్థను కలిగి ఉందని ప్రకటించింది, ఎలక్ట్రానిక్స్ ట్రేడింగ్, దుబాయ్, యూ. ఏ.ఈ లో ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ.

## 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' సంబురాలు..

### ఆమని ఫౌండేషన్ ఆమనికి స్వర్ణకంకణం బహుకరణ!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్నటరాజ్ అకాడమీ (గిరి),మనం ఫౌండేషన్(ఆర్ఎస్కుమార్)ల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో రోజంతా సాంస్కృతిక సంబురాలు జరిగాయి. 10సంవత్సరాల ప్రజాపండుగ 'నా తెలంగాణ కోటి రతనాల వీణ'శీర్షికన బాలల నృత్యాల వేడుక సందడి చేసింది. 12మంది నృత్యగురువులను సత్కరించారు. వారి శిష్యబృందం చేసిన నృత్యాలు మనోహరంగా సాగాయి.ఆమని ఫౌండేషన్ ఎన్జీవో చైర్పర్సన్ 'డా.ఆమని ములుగు'కు స్వర్ణకంకణం బహుకరించి గజమాలతో సత్కరించారు.2018లో ఎన్జీవోను ప్రారంభించి బాలల్లో స్కిల్ డెవలప్మెంట్,మహిళాసాధికారత, పారిశ్రామిక వేత్తలుగా మహిళల ప్రగతికి తోడ్పాటునివ్వడం, మాతశిశుసంక్షేమానికి కృషిచేయడంలో చేస్తున్న సేవలకుగాను ఆమని ఈ అరుదైన సన్మానాన్ని పొందారు. అనురాధ వికారాబాద్, టి.కళ్యాణిరావు,"



ఎ.మొహిద్దీన్ ఖాన్, వై.గీతాశ్రీ, విజయలక్ష్మి, దుర్గాభవాని, హసీనా, డీ.చిన్నారావు, సౌజన్య, సౌమ్య, శివజ్యోతి,ఎం .మౌనికారెడ్డి- నృత్యగురువులను ,శిష్యులను బాల హనుమ అవార్డును ప్రదానం చేసి సత్కరించారు.దైవజ్ఞశర్మ,కుసుమ భోగరాజు, పలువురు దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలలను, గురువులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ స్వరూపరాణికి అభినందన



వెంగళరావునగర్, మేజర్న్యూస్: డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద చికిత్సాలయంలో లే సెక్రటరీగా విధులు నిర్వహించిన బి.స్వరూపరాణి ఇటీవలే తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ డిప్యూటీ డైరెక్టర్గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన తర్వాత మొదటి సారిగా ఆమె వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వే ఆసుపత్రిని విధి నిర్వహణలో భాగంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ బి.స్వరూపరాణికి మాజీ కార్పొరేటర్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, పార్టీ నాయకులు శ్రీను తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## అభినందన



శ్రీప్రకాశ్ సినర్జీ పాఠశాల (పెద్దాపురం)విద్యార్థిని అమృతవల్లిది అసమాన్య ప్రతిభ అని మలేషియా యూనిటీ డిప్యూటి మినిస్టర్ సరస్వతి కందసామి అభినందించారు.మన సంస్కృతి నిర్వహించిన పరీక్షల్లో వరుసగా ఆరోసారి ప్రతిభ చూపినందుకు ఈ అరుదైన పురస్కారాన్ని ఆమృతవల్లి అందుకుంది.యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్,కల్చరల్ ఆర్గనైజేషన్ తో కలసి మన సంస్కృతి సంస్థ ఈ పోటీలను నిర్వహించింది- **ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**



ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ అధికారం లోకి రావడానికి శక్తివంచన లేకుండా పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్ తదితరులు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్/జుబ్లీహిల్స్**



నిత్యావసర సరుకులు పంపిణీ: ఓ స్వచ్ఛంధ సంస్థ వికలాంగ కుటుంబాలు 30మందికి నిత్యావసరసరుకులను ప్రదానం చేసింది. ఈ కార్యక్రమం మాసబ్ట్యాంక్ డా.కేవీ కార్యాలయంలో జరిగింది. మానవసేవే మాధవ సేవ అని నిర్వాహకులను డా.కేవీరమణాచారి ప్రశంసించారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

సూర్య



# ఆశీర్వదించి గెలిపించండి

## అర్బన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తా

## అర్బన్ బ్యాంకు చైర్మన్ అభ్యర్థి తడక రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో తమ ప్యానెల్‌ను గెలిపించాలని పవర్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని అర్బన్ బ్యాంక్ చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ ఎన్నికలలో భాగంగా తడక రమేష్ ప్యానెల్ సంబంధించిన సభ్యులు ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్ల వద్దకు వెళ్లి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా తడక రమేష్ మాట్లాడుతూ తనను తన ప్యానల్ సభ్యులను గెలిపిస్తే అర్బన్ బ్యాంక్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాస్, ప్యానల్ సభ్యులు కర్నాటి భార్గవి, ఏలే హరి శంకర్, కొంగరి వెంకటేష్, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలువేణు, విడం జయప్రకాష్, తదితరులు ఉన్నారు.

# ఆశీర్వదించి మరోసారి అవకాశం ఇవ్వండి

## అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గతంలో అర్బన్ బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన నేపథ్యంలో మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే అర్బన్ బ్యాంకు ను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నానని ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు . మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తన పానల్ సభ్యులతో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని ఆయన ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ ఏ ల సుధాకర్ కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ మరియు మంగళపల్లి శ్రీహరి, వంగూరి పెంటయ్య, చింతకింది కిరణ్ తదితరులు ఉన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

## ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు

నడిగూడేం,మేజర్‌న్యూస్:స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో నేడు బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వ సభ్య సమావేశ ం నిర్వహిస్తున్నందున అన్ని శాఖల అధికారులు సకాలం లో హాజరు కావాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధు బాబు ఒక ప్రకటన లో కోరారు.సమావేశం లో ముఖ్య అథిధిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ హాజరుకాన్నుట్లు తెలిపారు.సమావేశం ఆనంతరం లబ్దీదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపీణీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అవకాశం ఇస్తే బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తా

## అర్బన్ బ్యాంకు చైర్మన్ అభ్యర్థి సూరపల్లి రమేష్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గతంలో అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గా చేసి బ్యాంకు అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన నేపథ్యంలో మరోసారి ఆశీర్వదించి తనకు చైర్మన్ గా అవకాశం ఇస్తే అర్బన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ అభ్యర్థి సూరపల్లి రమేష్ అన్నారు . మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తన పానల్ సభ్యులతో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటర్ని కలిసి తమకు అవకాశం కల్పించాలని ఆయన ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నోముల రఘు ,సూరపల్లి శ్రీనివాస్, సురపల్లి వాసు, కడవేరు రాము, సీత సుధాకర్, చందు తదితరులు ఉన్నారు.

# గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో మంగళవారం నాడుయాదాద్రి కొండ చుట్టూ సాముహిక గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆలయ ఈవోభాస్కర్ రావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగావైకుంఠ ద్వారంవద్ద పూజలు నిర్వహించిన, ఆలయ సిబ్బంది అధికారులు, స్థానికులు వేలాది మంది భక్తులతో కొండ చుట్టూ సాముహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం కొండపైకి మెట్ల ద్వార వెళ్లిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరికి ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు ఆలయ అర్చకులు అందజేశారు. అదేవిధంగా యాదాద్రి ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ ముఖ మండపంలో స్వాతి నక్షత్రం సందర్భంగా గా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శత ఘటాభిషేక పూజలు చేశారు. కళాశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు, ఫల జలములు, శుద్ధ జలంతో స్వామి అమ్మవార్లను అభిషేకించారు.ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

## – సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలెక్కడ అంటే అక్కడే సిపిఐ(ఎం) ఉండి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు గత పదేళ్ళలో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రశ్నిస్తే మేదావులు, జర్నలిస్టులు, నాయకులపై కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. తెలంగాణ ప్రాంతం సాయుధ పోరాటం చేసిన గడ్డ అని ఇక్కడ మత రాజకీయాలకు తావు ఉండదని హెచ్చరించారు. మహిళల రిజర్వేషన్ అమలు చేయాలని, నిర్ణయాధికారం లో మహిళలకు చోటు ఉండాలని ఆమె తెలిపారు. ఉపాధి హామీ చట్టానికి కూడా బలపెతం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆరు గారెంటీలు అమలు చేసి రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా అందించాలని, కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఎన్నో ఏళ్లుగా రేషన్ కార్డులు లేక ఎన్నో కుటుంబాలు సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారని వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ కి సంబంధించి 60 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిరుద్యోగుల కొరకు జాబ్ కేలండర్ విడుదల చేయాలని, 104 ఉద్యోగులకు, అంగన్వాడీలకు, పంచాయతీ కార్మికులకు వేతనాలు రెగ్యులర్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ప్రజలను చైతన్య పరచి ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. జూన్ 19, 20 తేదీలలో జరిగే సిపిఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని, పార్టీ శిక్షణ తరగతులతో ప్రజా సమస్యలపై చర్చలు జరిపి, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని, ప్రతీ సమస్యపై పోరాటం చేస్తామని, ప్రజల కోసం పోరాడటమే తమ ఎజెండా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా నూతన జిల్లా కలెక్టర్‌ను కలసిన సిపిఐ నేతలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీ.నారాయ ణరెడ్డిని మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అయన ఛాంబర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం పూర్తిగా ప్రజలకు కేటాయించి ప్రజా వాణి ద్వారా అభివృద్ధి,సంక్షేమ సమస్యలను తెలుసుకోవాలని సూచినందుకు కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు బొల్గూరి నర్సింహా, టి.వెంకటేశ్వర్లు ఉన్నారు.

